ఈ వారం కథ



అది వైశాఖ మాసమునందలి ఓ మధ్యాహ్నం. ఎండలు బాగా ముదిరివవి. మాజీపీడు రసాలతో సంతుష్టిగా ఆ పూట సాపాటు ముగించి మా పెదవాయవ వాకిలి ముందర వాలు కుర్చీలో ఒక రకపు గురక పెడుతూ అరకన్నులు తెరిచి భయావకంగా విద్ర తీస్తూ వుండివాడు. భావరాజు సుబ్బారావు అను ప్లీడరు గుమస్తాతో పెరటి వైపున కూర్చుని వెధవముండల భరణపు చట్టము గూర్చి మా మేనత్త వాకబు చేస్తూ వుండింది. ఆమె కోడె విధవ. సుబ్బారావు కచ్చేరి పనిబడి ఆపూట మా యింట దిగివాడు. అతగాడి స్వగ్రామం కాకరపర్రు. స్వతహాగా మా పెదవాయవ వొట్టి పేచీకోరు. మీదుమిక్కిలి లిటిగెంటు. అంచేత యేవో చుట్టరికాలు కలుపుకుని పట్నం పనిమీద వచ్చిన కోర్టుపక్షులు మా యింట తిని తిరుగుట సహజమైన విషయము.

పెరటి వైపునగల గట్టుమీద– "నీ కేసు మా జటిలమైనది. ఎక్స్‌పార్టీ డిక్రీ ఇచ్చిన తరువాత ఇహనీకు దక్కేదేముంది? అయినా వేనో ఎత్తు ఎత్తుతాను. ఎంత కాదనుకున్నా అయిన దానివి... అంటూ మా మేనత్త చేయిపై సుబ్బారావు చేయి వుంచివాడు. – ఈ లావు సాయానికేనా ఇంత సంబడం అని ఆమె ఈసడించినది. "కోర్టు వ్యవహారమా? మజాకా? ఆడముండవి నీకేం తెలుసు లోతుపాతులు – పెద్దాయనకు తెలియనీయకుండా పిటీషను వేయమనగానే సరా? అంటూ తన చేతిని నెమ్మదిగా మా మేనత్త భుజం మీదకు పాకించివాడు.

– ఆయన దస్కతు లేనిదే పనికాదాయేం? చచ్చినవాడు నా మొగుడు. వాడి ఆస్తి వాకు రాక మరెవరికి వెళ్ళేది? మా అన్నయ్య పంతాలకు చింతకాయలు సయితం రాలవు... యెట్లయినా నీవు వ్యాజ్యం వేయవలసిందే సుమీ! అంటూ అతగాడి చేతిని తన వక్షానికి ఆనించుకుని భారముగా శ్వాస తీసినది మా మేనత్త. ఈ దృశ్యము యెందుకో వాకంతగా నచ్చలేదు. తాటి బుర్రకు పంచెకట్టినట్టు వుండే సుబ్బారావు ఎర్రటి మా మేనత్త వొంటిపై చేయి వేయుట ఆమె కెట్లున్నమా వాకు కంపరము పుట్టించినది.

ఇంతలో పెద్ద హోరు వెలిసినట్టయినది. మా పెదవాయన లేచివాడు. ఈ సంగతి గ్రాహ్యమైన మా మేనత్త చరచరా లేచి వెళ్ళిపోయినది. –ఏమోయీ భావరాజు, ఏమి ఎండలోయి ఇవి, కాస్తంత కునుకు తీయకపోయావూ? అంటూ పంచె వొకసారి బిగించి కట్టి అడిగివాడు పెదవాయవ. రాగి మరచెంబులోని నీరు గటగట తాగి యేదో వ్యాజ్య విషయం ఎత్తివాడు. ఆపై వాళ్ళు మాటలలో పడివారు.

కజ్జికాయలు, కొన్ని కొబ్బరి వుండలు వో ఇత్తడి పళ్లెములో సర్ది వారికి ఇచ్చి రమ్మని మా మేనత్త నన్ను బెత్తాయించినది. – వీడు మీ పెత్తమ్మడి కొడుకు కాదూ అని భావరాజు సాగదీసివాడు. – మరే... దేశాంతకుడు. కాలు చెయ్యి వో చోట వుండవు వీడికి... మహ చురుకు... అంటూ నన్ను నిష్కారణంగా పొగిడివాడు. మాట్లాడుకోవలసిన విషయములు అయిపోయిన పిదప పెద్దవాండ్లు తరచు ఇటువంటి పూరింపు మాటలు పలుకులు వో మర్యాద. వేటికది వాకు దక్కినది.

మరి కాస్సేపు యేదో సంభాషణ జరిగిన పిదప భావరాజు కాకరపర్రు వెళ్ళుటకు ఉద్యుక్తుడైవాడు. ఆ రాత్రి బసచేసి పొమ్మని, నిశివేళ స్టీమరు ఎక్కుట భద్రము కాదని మా పెదవాయవ భావరాజుకు చెప్పివాడు. అప్పటికి సమయం అయిదు దాటినది. ఎండ మాత్రమూ ఫెళ్ళున కొడుతూ వుండింది. విశాలాంధ్ర పేపరును యెప్పటివలెనే గుండ్రపటిగా చుట్టి మా బాబాయి కొందరు నేస్తులతో వీధి అరుగు మీద బైఠాయించివాడు.

"అమెరికా ముచ్చులకు కాలము మూడినది. వియత్నమీయుల జగదేక సాహసము ముందు కండ బలము బలాదూర్" అని పౌరుషముగా అనివాడు. అతడి నేస్తులు "జానాను" అంటూ వంత పాడినారు.

పొడవాటి శంకు గ్లాసులలో వారందరికీ మా మేనత్త నాతో కాఫీలు పంపినది. అవి త్రాగుతూ వారిలో వారు యేదో పెద్ద పెద్ద విషయముల పైననూ, లోకమును మార్చుటకు చేయు యోచనల పైననూ యెంతో వాదులాడుకుండివారు. లోకము విషయమై మిక్కిలి బాధ్యత వహించెడి మా బాబాయి అదేమి ప్రారబ్ధమో యింటి విషయము ఆరా తీసెడివాడు కాడు. అయినను మా బాబాయి నాకు ఎంతో ప్రీతిపాత్రుడు. అతడి మాటలలో యేదో మంచి వుండింది. 'వర్గ రహిత సమాజము' అని తరచు అనెడివాడు– అనిన ఏమీ అని నేను అడుగగా– సిజర్సు సిగిరెట్టు అందరూ కాల్చు రోజు అనివాడు. అదే జరిగిన యెడల నా బొంట్లకు పండుగే. యెంచేతంటే తడవకు వొక అర్ధణా చొప్పున నాకు మిగిలే అవకాశం వుండింది.

నెమ్మదిగా చీకట్లు ముసురుకుంటూ వుండినవి. మండువా లోపలి చీడిలపై కూర్చొని మా పెదవాయవా, భావరాజు యెడతెగని విషయములేవో ముచ్చటించుకుంటూ వుండివారు.

– ఒసేవ్... ఈ రాత్రి భావరాజు వుంటున్నాడు. దప్పళం కాచి, కాస్త వంగ వరుగు వేయించు. గుమ్మడికాయ వొడియాలు, కొబ్బరి పచ్చడి చాలు ఈ పూటకి... అని మా మేనత్తకు ఆర్డరు వేసివాడు పెదవాయవ.

నా మేనత్త వంట గదిలోనూ, బాబాయి వీధి అరుగున పెదవాయన్నో, భావరాజు లోపలి చీడిలపైననూ ఎవరి లోకములో వారున్నారు. నాకిదియే ఆటవిడుపు. భోజన సమయమగు వరకూ నన్నెవరూ పిలవరు అంచేత నేను మా వీధి చివరనున్న బడేటి పార్కునకు ఉడాయించివాను.

అక్కడ నా నేస్తులు గన్నిక రాజు, దాకోజు షణ్ముఖరావు, గంటివారమ్మాయి సుబ్బలక్ష్మి, కీతాటలో వుండివారు. మా మేనత్త మధ్యాహ్న ఫలహారంగా నాకు ఇచ్చిన కొబ్బరుండలు, కజ్జికాయలు లాగూ జేబు నుంచి తీసి వొక సిమెంటు బెంచీమీద పెట్టివాను. వీటిని చూసి నేస్తులంతా కీతాట ఆపి వచ్చివారు. యిలాటి తినుబండారములు తెచ్చి నేస్తుల ఆట కట్టించి వారిని నే చెప్పిన మరొక ఆటకు యెలా సిద్ధం చేయాలో నాకు తెలుసు. యిది మా బాబాయి ద్వారా నేర్చిన విద్య. స్నేహితాలన్నీ చిరుతిండ్ల చుట్టూ తిరిగెడినే. లోక శాంతి కోసము యోచన చేయు బాబాయులున్న వారందరికీ యిటువంటి సుళువులు సులభ గ్రాహ్యములు.

ఆటపాటలు చాలించి కొంప జేరుసరికి అంతా స్తబ్దుగా వుండింది. ఇంతలో యేమైనదో ఏమో? మా మేనత్త చెంగు నోటకుక్కుకొని వంటగది తలుపునకు ఆనుకొని వెక్కిళ్ళు పెడుతున్నది. మా పెదవాయవ వాలు కుర్చీలోనూ, భావరాజు మండువా నిట్టాటకు ఆనుకుని వుండివారు. బాబాయి జాడలేదు. తిండికై యీ సమయమున అడిగిన నా వీపు బద్దలయిపోయెడి ప్రమాదము వుండింది. అంచేత నేను మా బాబాయి పడకమీద మూడంకె వేసివాను.

* * *

"కొంప కొల్లేరయ్యింది. ఈ ముండ వాడితో వుడాయించినట్లుంది... ఈ అప్రతిష్ఠతో యిక తలెత్తుకొనుట కాని పని" మా పెదవాయన గొంతులో అటువంటి బాధాకర జీర, భయార్ద్రమైన సంశయం నేనెన్నడూ చూసి వుండలేదు. ఇల్లంతా అమంగళకరమైన నిట్టూర్పులూ, ముక్క తిట్లతో నిండి వుండింది.

మా బాబాయి కూడా మిక్కిలి కోపోద్రిక్తతతో యున్నాడు. "ఈ ముండ లేచిపోయినంతన సమాజము మారునా యేం? సమాజం మారిన తర్వాతనే గదా యిటువంటి ముండలకు విముక్తి! కానయితే కాస్త నోపిక పట్టి వుండాల్సింది. ఇది నాకు కూడా తలవొంపులు తెచ్చే త్రాష్టమే" అని విసవిస తన గదిలోకి పోయి సిజరు వెలిగించివాడు.

యేదో జరగరానిదే జరిగినది వారి మాటలు నాకు అర్థమయ్యి, కాకుండా వుండినవి. చిరుతిళ్ళ కోసం లేచిపోవుటలో తప్పేమున్నది? మేము బళ్ళో రోజూ చేయు పనే అది. లోకమునందు రూల్సు అందరికీ వొక్కలాగున లేనట్లుంది.

వైశాఖ శుద్ధ చతుర్దశి, ఆదివారం నాడు పీసుగల వంతెనకు ఆవతల వున్న కొంగల చింత కాలువ వొడ్డున మా మేనత్తకు శ్రార్ధం పెట్టివాడు పెదవాయన. 'ఇక ఆ ముండ ఉన్నా లేనట్టే'నని రుసరుసలాడివాడు. ఆ పూట మా బాబాయి అయిపులేడు. నాకు యిదంతా యెంతో ఏడుపు తెప్పించినది. మా నాయన మీద కోపం కలిగినది. యునాసా కంపెనీలో బ్యాటరీలు అమ్మ ఉద్యోగము ఆయనది. ఊరూరా తిరగక తప్పదు. అంచేత సజ్జాపురంలో కాపురం పెట్టి, చదువు కోసం నన్నిక్కడ పెదవాయన దగ్గర యుంచివాడు. ఇక నాకు వేళకి అన్నం పెట్టువారు, చిరుతిళ్ళు లాగు జేబునందు కూరి పంపువారు ఈ యింట ఎవరూ లేరు.

* * *

కాల గతిలో ఏడాది గిర్రుమన్నది. నేను మా నాయన వద్దకు వచ్చేసివాను. వొకనాడు ఆదూరి శివన్నారాయణ అను గ్రామ కరణం వొకడు మా యింట తిష్ఠవేసివాడు. మా మేనత్త భోగట్టా అంతా వాడు విప్పివాడు.

"పెద్దాముండాకొడుకుని. నేనిట్లా అన్నందుకు మనసు కష్టపెట్టుకోకు. నీ చెల్లెలు వొట్టి రంధి మనిషి. భావరాజుతో లేచిపోయినది అట్లుండక కొన్నాళ్ళకే వో కిరస్తానీ వాడిని తగులుకున్నది. దొంగగాడ్డెకొడుకు దీనికేం మందు పెట్టివాడో మరి? ఆ మ్లేచ్ఛుడు నరసాపురం మిషనరీ సరుకు. యేకాయేకిన అక్కడే కాపురం పెట్టాడని భోగట్టా. మొన్న జామాబందీలకు వెళ్ళినపుడు ఈ వృత్తాంతం నా చెవిన పడింది. ఇదిగానీ నీయన్న కృష్ణయాజులుకు తెలిసినట్లాయెనా? పెద్దాయన! గుండె పగిలి చచ్చూరుకుంటాడు. అంటూ బహు ఆసక్తికరమైన గొంతుతో చెప్పివాడు. మా అమ్మ భోరున ఏడ్చినది. మా నాయన ఇది విననట్లు యెటో చూడసాగివాడు.

–"నరసాపురం పోవుట యెట్లు..." అని నేను ఆ కరణాన్ని అడిగినాను,

–సరిసరి!! మేనత్తకు తగిన వాడివే! అంత బులబాటంగా వున్నదా యేం" అని వాడు హాస్యంలోకి దిగివాడు. నాకు వాడిపై కడుపు మండిపోయినది. నాకెంతో ఇష్టమగు మా మేనత్త గురించి వాడట్ల వదరడం యేమీ బాగాలేదు.

–పిల్లసన్నాసితో యేమిటి లెస్తురు... అని మా నాయన వాడి వాగ్ధాటికి అడ్డుకట్ట వేసివాడు. తదాదిగా ఎలాగైనను మా మేనత్తను చూడాలన్న తహతహ నాకు పెరిగినది.

* * *

కొన్నాళ్ళు గడిచినది. నరసాపురము టెయిలరు స్కూలులో 'సయిన్సు ఫెయిరు' అను ప్రదర్శన వున్నదని. మా స్కూలు నుండి అందులో పాల్గొనువారు పేర్లు ఈయవలసిందని హెడ్మాస్టరు కోరివాడు. నేను సిద్ధం అయినాను. ఎట్టకేలకు మా నాయనను బ్రతిమాలి నరసాపురం పయనమైనాను.

నరసాపురమున ఆమెను వెతుకుట యెలా? మిషనరీ సరుకు అనగా యెవరు? నాకు అయోమయంగా వుండింది. సయిన్సు ఫెయిరు చివరి రోజుకు వచ్చినది. అప్పటివరకూ కొన్ని వీధులు తిరిగినా మేనత్త జాడ కనపడలేదు.

ఇక ఆమెను చూచుటకై ఆశ వదులుకున్న ఆఖరి క్షణములో వొక అద్భుతం జరిగింది. మా ప్రదర్శన శాలలో ఆ రోజు...

ఆయన నల్లగా వున్నాడు. ఆ పక్కనే మా మేనత్త వొక్క వస్తువు గురించి ఆయన చెబుతుండగా ఆసక్తికరంగా వింటూ వుండింది. నేను ఆనందాతిశయముతో 'అత్తా' అని అరిచినాను. ఆమె యిటు చూసి పరుగున వచ్చినది. ఆతడు కూడా వచ్చినాడు. ఆమె యెంతో మారిపోయినది. జరీ బుటాగల చీరెలో బుట్ట బొమ్మవలే వున్నది. ఆ రాత్రి మా హెడ్మాస్టరును వొప్పించి వాళ్ళింటికి తీసుకుపోయినారు. ఇల్లు ఎంతో బాగున్నది. తడి బట్టలు, మాసిన నవ్వారు, జంధ్యం పోగులు, వొలికిన పళ్ళపొడి ఇవి మా యింట నిత్య దృశ్యాలు. అక్కడ అవేమీ లేవు. మా మేనత్త మునపటికన్నా యెంతో ఆనందంగా కనిపించింది. యోగక్షేమ విచారణ అనంతరం కాసేపు ఆమె విచారంగా వుండింది. పెదవాయన నీకు శ్రాద్ధం పెట్టివాడు! అన్నాను. వాళ్ళిద్దరూ పడిపడి నవ్వినారు.

–భావరాజుతో మాని ఈయనతో యెందుకు నేస్తు కట్టినట్టు... అడిగాను.

–వాడు చాలామందితో నన్ను 'నేస్తు' కట్టమన్నాడు. నాకది ఇష్టం కాక వాడి జత వచ్చి కొట్టేసినాను... అన్నది నా బుగ్గలు సాగదీస్తూ! ఆమె కొత్త నేస్తు నల్లటాయన అదే పనిగా నవ్వుతూ మమ్మల్ని చూడసాగివాడు.

ఇష్టం లేకుండా నేస్తు కట్టడం యెవరికైనా కష్టమే మరి! ఇంత చిన్న విషయం పెద్దవాళ్ళకు యెందుకో అర్థం కాదు. స్నేహితాల విషయం అలా చెకాబికిన వుండటమే బావుంటుంది.

–ఇక్కడ మా మేనత్త హాయిగా మునపటికన్నా చక్కగా వుండగా మా యింట్లో యేడుపులెందుకో అర్థం కాలేదు. నరసాపురం నుంచి తిరిగి వచ్చిన తర్వాత వో రోజు మా బాబాయిని అడిగాను.

–అత్తవలె ఎవరి నేస్తును వారు యెంచుకున్న యేడుపెందుకని.

–అది తర్వాతి విషయమని అంతకన్నా లోకమును మరమ్మతు చేయు పని ముఖ్యమని, అందులకు ఇలాటి పనులు ఆడవారు చేయరాదని అన్నాడు. ఈ విషయములు ఇప్పుడే నాకు గ్రాహ్యము కావని అంటూ విశాలాంధ్ర పేపరును గుండ్రపటిగా చుట్టి చీడిపై గల దుమ్ము దులిపి కూర్చున్నాడు. కొన్ని పేపర్ల వలన లోకమునందలి విషయములు తెలియుటతో పాటు దుమ్ము ఖాయంగా దులపవచ్చును. ○

ఈ వారం కథ